దీపావళి కథలపోటీలో
కన్సొలేషన్ బహుమతి
పొందినకథ

# విధి

అవసరాల
రామకృష్ణరావు

ప్రసాదు రైలు కిటికీలోంచి పైకి చూస్తున్నాడు. ఉరవని కారుమేఘంలా అతని గాంభీర్యం అతనికే అసహ్యం వేసింది. నీరసంగా గడ్డం తడుముకున్నాడు. లేనిగడ్డం లేనిపోనిమీసం అతనికి మరీ చికాకనిపించింది. 'ఇంతదూరంవచ్చి తనుచేసిందేమిటి? ఇంకా ఎందుకీ లేనిపోని వేషాలు?' అతని దృష్టి తలుపుమీద అంకెమీద పడ్డది. అరెరె ఇది ఫస్టుక్లాసా? అని నాలుక కరుచుకున్నాడు. అంతకంటె అతన్ని ఆశ్చర్యపరిచింది మరోదృశ్యం. ఆ కంపార్టుమెంటులో తనుకాక ఉన్నది మరొక్కడే. అతడు ఫుల్ ఊలెన్‌సూట్‌లో ఉన్నాడు. రెండు తలుపులూ బార్లా తెరచి ఇంచుమించు గుమ్మంలో నుంచుని ఎడంచెయ్యి కోటుజేబులో పెట్టి కుడిచేత్తో ఒక పాకెట్‌బుక్ కళ్లెదురుగా ఎత్తి పట్టుకుని దాన్లో లీనమయిపోయి చదువుకుంటున్నాడు.

ఆకర్షింపబడ్డట్టు అనుకోకుండా అతనికి అతి దగ్గిరగా వెళ్ళేడు ప్రసాదు.

అతడు తన్ని చూడనే లేదు!

"అతనికి ప్రపంచంతో పనిలేదా?" అనుకున్నాడు.

నిజమే. అతనికి నిజంగా ఈ ప్రపంచంతోనే పనితీరిపోను తను సరిగ్గా ఆ సమయానికి అక్కడికి వెళ్ళి రక్షించకపోతే.

అంతా అరక్షణంలో జరిగింది.

రైలు ఊపుమారిందో యేమో హఠాత్తుగా జెర్కు ఇచ్చింది. ఆకుదుపుకి అతను తుంగుకు పడ్డాడు. ఆ స్పీడులో అంతబరువుకి మరోక్షణం ఆలస్యమైతే ఇద్దరూ గాలిలో కలిసిపోయేవారే. అతడు అప్పటికప్పుడు తెలివితెచ్చుకుని అతికష్టంమీద నిలద్రొక్కుకుని కుడిచేత్తో గట్టిగా తలుపుపట్టుకుని ఎలాగో లోపలికొచ్చిపడ్డాడు. తరువాత ప్రసాద్ లోపలికొచ్చేడు.

ఐదునిమిషాలదాకా ఇద్దరికీ గుండెదడ తగ్గలేదు. అతను ప్లాస్కు తీసి ఓవల్టీనుయిస్తే త్రాగేదాకా యిద్దరికీ నోట మాటరాలేదు. అతనన్నాడు:

"అసంపూర్తిగా నాజీవితం అంతం అయిపోయివుండేది. చెయ్యవలసిన ముఖ్యమైన పని మిగిలిపోయివుండేది. నా ప్రాణానికి ప్రాణంఒడ్డి నన్ను రక్షించి భగవంతుడు మీరూపంలో నా కర్తవ్యపాలనకి నాకు అవకాశం కల్పించాడు. చెయ్యెత్తి నమస్కరించడంతప్ప మీకు నేనేం చెయ్యలేను."

ప్రసాదుకి చెప్పలేని అభిమానం కలిగింది. ఇంచుమించు తన భావాలకి అనుగుణంగావున్న అతని మాటలకి ఆశ్చర్యకరమైన ఆప్యాయత ఏర్పడింది. నిజంగా ఇతడు తన అన్నో తమ్ముడో అనిపించింది. ఆభావానికి ప్రసాదు ఉలిక్కిపడ్డాడు.

అవును...దూరంనుంచి గమనించలేదు దగ్గిరగావచ్చి కళ్లలోకిచూస్తే తెలుస్తుంది అతనికి ధనమూ నాగరికతా ఇచ్చిన లక్షణాలు అడ్డం. తనకి పెట్టుకున్న మీసంగడ్డం అడ్డం...అంతే. పుట్టుకతో భగవంతుడు ఇచ్చిన లక్షణాలు ఒకటే.

అతని మొహంవైపు చూస్తే తను అద్దంలో చూసుకున్నట్టుంది! అటు చూడలేక అక్కడున్న పత్రికను అడ్డంగా పెట్టుకుని చదవబోయాడు. ఆపత్రికమీద పేరుచూసి అతని గుండె ఆగిపోయినట్లయింది.!!

ఇక ఎలాంటి సందేహమూ లేదు.

తను ఎవరికోసం ఇన్నాళ్ళూ ఇన్ని మైళ్ళు ప్రయాణంచేశాడో ఆ రవి వీడే

అతని కుడిపిడికిలి బిగిసింది. అతని రక్తం అతివేగంగా ప్రవహించింది. అతని పైపెదవి క్రిందిపెదవిని గట్టిగా నొక్కిపట్టింది. అతని తలమీద వెంట్రుకలు లేచినుంచున్నాయి. అతని చేతిలో పుస్తకం జారిపోయింది.

"అదేమిటి? మీ మొహం అలా మారిపోయిందేమిటి? ఏమయింది? మరో కప్పు ఓవల్టీను యివ్వనా?" అని అడిగాడు రవి.

'వద్దొద్దు థ్యాంక్సు. ఇంత ప్రమాదం తప్పింతర్వాత ఏమిటో త్వరగా కోలుకోలేకపోతున్నాను. నన్ను కాస్సేపు ఒంటరిగా ఉండనియ్యండి. క్షమించండి' ఎలాగో తడబడుతూ ఈ నాలుగుమాటలూ అని ప్రసాదు దూరంగా తన సీటులోకి వెళ్ళిపోయాడు. తలపట్టుకుని కిటికీదగ్గర కూలబడ్డాడు.

'నేనిప్పుడు...ఇప్పుడు ఏంచెయ్యాలి ఏంచెయ్యమన్నావమ్మా?'

అతని మనసు రోదించింది.

టెలిగ్రాఫు స్తంభాలూ, చెట్లూ, చి



# ★ విధి ★

చిన్న ఊళ్ళూ వేగంగా దూరంగా వెనక్కి వెళ్ళిపోతున్నట్టు—అతని మనస్సు అలా అలా కాలంలో దూరంలో వెనక్కి వెనక్కి వెళ్ళిపోజొచ్చింది.

జట్కా బండెక్కి గుడికెళ్ళి వస్తూంటే, చేతిలో పది రూపాయిల నోటు గాలికి ఎగిరి పోతే 'మరేం ఫరవాలేదు. ఈ మాత్రందానికి బండీ ఆపేదేమిటి ? పోనియ్యండి' అను కున్నంత ధనికకుటుంబంలో—

వాకిట్లో పనిచేసే బ్రాహ్మణపిల్ల మాసేసి మధ్యాహ్నాలకి కాపడి తనిలోకొస్తే అది చూసిందని అనుమానపడి. నిప్పులమీద నీళ్ళు జల్లుకొనేంత ఆచారవంతుల యింట్లో—

జన్మించింది నిర్మల.

ఆ పూర్వకాలపు అపూర్వ సంపదకి కామేశ్వరమ్మగారు జమీందారిణి.




అందుకి ఏకైక వారసురాలు నిర్మల.

ఆ తల్లీ కూతుళ్ళ మానసిక ప్రవృత్తి చిత్రమైనది. అన్యోన్య అనురాగం కంటె అనన్య అహంకారం ఎక్కువగా అనిపిస్తుంది.

'తను కట్టు బాయిదాల్లో పెరిగింది. తన పిల్లా అలాగే పెరగాలి' అనుకునేది తల్లి.

'తనతోటి పిల్లలు విచ్చలవిడిగా తిరుగుతున్నారు. నేనూ అలాగే తిరగాలి' అనేది కూతురు. తనకంటె ఇరవైయేళ్ళు పెద్దదైన తల్లితో జ్ఞానం వచ్చినదగ్గిర్నుంచీ సరిసమానంగా వాదించేది నిర్మల.

అలా పదహారేళ్ళు మాత్రమే వాదించ గలిగింది నిర్మల.

అంటే అప్పటికి కామేశ్వరమ్మగారు పోయిందని కాదు.

నిర్మలే పోయింది — ఇంట్లోంచి.

ఈ యింటి పంజరంలోని కులమింటి చిలక, ఎదిరింటి గదిలోని సిరిపంట గోరువంకతో ఒకనాడు కొన్నిజంటల మైళ్ళు ఎగిరిపోయాయి!

కామేశ్వరమ్మగారు చెప్పలేనంతగా దెబ్బతింది. కొద్దిరోజుల్లో మరింత ముసలిదయిపోయింది. అయినా తనకంటె ఇరవైయేళ్ళు చిన్నదైన కూతురితో సరిసమానంగా ఆమె పట్టుదల మాత్రం ఏమాత్రం సడలలేదు.

'ఇది కుటుంబంలో మచ్చ లాంటిది. కంట్లో నలకలాంటిది. బయటికిపోయింది. మంచిదే, ఏడుపెందుకు ?' అని ఆమె అంతరాత్మని దబ్బలాడింది. అంతే. ఆమె మళ్ళీ ఏడుస్తూండగా ఎవరూ చూడలేదు.

ఆస్తంతా రామానుజకూటానికి రాసిచ్చింది.

బదరీయాత్రకి బయలుదేరింది. ఆవిడ ఇప్పుడు ఏ యాత్ర చేస్తోందో ఎవరికీ తెలీదు!

తప్పించుకున్న చిలక ఏంచేస్తుంది ?

వన్నెని సూర్యకాంతిని చూసి మురిసి పోతుంది. అడవచ్చని తోటలు చూసి మైమరచి పోతుంది. ఎఱ్ఱగా ఉన్న పళ్ళని చూసి పరవశించి పోతుంది. ఎఱ్ఱగా బుఱ్ఱగా ఉన్న జిగాణ్ణి చూసి వెఱ్ఱెత్తిపోతుంది!

వినిర్మలమైన ఆకాశాన్ని చూసి నిర్మల మనసు ఉఱ్ఱూతలూగింది.

'వెన్నెలంత చక్కనిది... వెన్న అంత చల్లనిది......'

అంటూ తొడమీద తలపెట్టుకుని పడుకున్న తన కళ్ళల్లోకి చూస్తూ రామనారాయణుగారు పాడేవారు.

'ఎంత చక్కని గొంతుక ! కోయిల ఎవరి దగ్గిర నేర్చుకుంది గనక ?' అనుకునేది నిర్మల.

'ఈ మనస్సు మీదే... మీకే... మీకే దిన్ని జయించారు.' అనేవారు తన హృదయంలో తలదాచుకుంటూ.

'ఎంత చల్లనివాడు! చందమామకి కులమేమిటి గనక?' అనుకునేది నిర్మల.

'చిదిమి దీపం పెట్టుకునే తెలుపు నీది. ముట్టుకుంటే అంటుకునే నలుపు వాది. చంద్రబింబం మేఘాలతోనే ఆడుకుంటుంది, ఇది సృష్టి విచిత్రం!' అనేవారు తన బుగ్గల మీద రెండు చేతులూ వేస్తూ.

'ఎంత సంస్కృతి గలవాడు! మంచి గంధం ఏం చదువుకుంది గనక?' అనుకునేది నిర్మల.

పటుదలగల పద్దెనిమిదేళ్ల పడుచుపిల్ల డాబా చివర్న నుంచుని 'ఇది ఎవడికోసం పైకెగురుతుందీ?' అని చిన్న ఉల్లిపొర కాగితాన్ని ఎగరేసింది. అది గాలిలో తేలుతూ అలా అలా పైకెడుతూంటే పులకించి పోయింది. కాని అది పైన ఉన్నది క్షణికమే. క్రమంగా దిగింది. తను ఉన్న చోటును కూడా దాటింది. సరాసరి భూమ్మీదకి దిగిపోయింది. అదేనా మెత్తని నేలమీద కాదు. శాశ్వతంగా ముళ్లపొదలో చిక్కుకుంది!

ఆ పట్నంలోని అన్నిటికంటె ఖరీదయిన హోటల్లో మూణ్ణెల్లపాటు అమ్మని ఒక్కసారైనా తలుచుకోకుండా, ఒళ్లెరక్కుండా కాలక్షేపం చేసింది నిర్మల. తరువాత ఒకనాటి ప్రొద్దున్న తన ఒంటి మీద తెలివి కంటిమీద కునుకూ దూరంచేసి ఆయన పారిపోతే 'అమ్మా!' అని బావురుమంది. అయితే అలా బాధపడిన బేలతనానికి ఆమె తర్వాత చాలా సిగ్గుపడింది. రెండ్రోజులపాటు ఆమె విపరీతమైన మానసిక చింతకి గురయింది. వేసిన తలుపు తియ్యకుండా నిద్రాహారాలు ఎరక్కుండా రెండ్రోజులపాటు ఆమె అలా ఆలోచిస్తూనే ఉంది.

రేగినా అణగారని మనస్సుతో తడారినా తపనతీరని కళ్లతో పడినా పొరపడని నిశ్చయంతో ఆమె లేచి నిల్చొంది.

'నేను చావను. చావడానికే నేను పుట్టలేదు. చచ్చిపొమ్మని నాకు సలహా యిచ్చే అధికారం ఎవరికీ లేదు. నన్ను సర్వనాశనం చేసినవాణ్ణి చంపి మరీ చస్తాను...ఈ చక్కని చుక్కకి ఆటకట్టు, ఈ పచ్చని మొక్కకి గాలిపెట్టు...ఈ మోసానికి వీడికెవడిచ్చాడు అధికారం? వీణ్ణి అంతంచేసి తీరతాను.'

'ఏమిటి నీ ధైర్యం, నీ కెవరు బంధువులున్నారని?'

'ప్రపంచంలో ఎవరికీ లేని బంధువు నాకుంది. అందరికీ అందరాని ఆత్మబంధువు నాకుంది. 'పగ' అనే ప్రత్యేక బంధువు నాకుంది...అదొక్కటే చాలు...ప్రతీకారం చేసితీర్తాను! దానికోసమే బతుకుతాను!'

'ఆడదానివి...లేచివచ్చిందానివి ... ఇది లోకం, అడవి కాదు!,'



దీపావళి దీప్తులు
చిత్రం: పేరిశెట్టి అచ్యుతరావు.

'ఇది లోకం. నిజమే...కాని ఇందులో ఉన్నవాళ్లు అడవి మనుషులే...ఆవు కడుపున మనిషి పుట్టేడన్నా నమ్మేంత ఆటవికులే...వారి పూర్తి సానుభూతి సంపాదించడం అదో బ్రహ్మవిద్యా?'

'పెళ్లవకుండా గర్భం దాల్చినదానివి... మరి ప్రకృతి నీకు విధించిన ఆ శిక్ష మాట?'

'అది శిక్ష కాదు, భగవంతుడు నాకు పెట్టినభిక్ష. ఎండు మోడులాంటి నా బతుక్కి అదొక పచ్చని చిగురు. కారు మబ్బులాంటి నా బతుక్కి అదొక తెల్లని మెరుపు. చేదుమందులాంటి నా బతుక్కి అదొక తియ్యని తలపు...ఈ మాత్రం ఆధారం నాకు చాలు...పగకోసం బ్రతుకుతాను. ప్రతీకారం చేస్తాను.'

'ఇదేం రకం బతుకు?'

'నాకు ఎవ్వరి సానుభూతీ అనవసరం. ఎవ్వరి ప్రశ్నలకూ జవాబు యిచ్చే అవసరం నాకు అనవసరం. అయినా అడిగేవు కాబట్టి చెబుతాను: ఇదీ ఓరకం బతుకే...ఏం, తప్పేం? నా బతుక్కి ఒక అర్థముంది. గమ్యంలేని బతుకులకంటె ఇది రమ్యమయింది కాదా? ఏం, నాకేం?'

నిర్మల నవ్వింది. ఆ నవ్వు చూసుకుని ఆమెకు మరింత ధైర్యమొచ్చింది. దానితోనే ఆమె బతికింది. అంతే. కంటపడ్డ పని చేసేది. విస్తరాకులు కుట్టేది. చిన్న చిన్న కుట్టుపనులు చేసేది. విసనకలు చేసేది. పిండి విసిరేది. ఆమె కొడుక్కి ఏడాదూ:

(65-వ పేజీ చూడండి)

# ★ విధి ★

(39-వ పేజీ తరువాయి)

సమూ రానియ్యలేదు.

ప్రసాదు కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. నిశ్చింతగా పేపరు చదువుకుంటున్న రవి వైపు కసిగా చూశాడు.

మెయిలు వేగం కొంచెం తగ్గించింది. చెట్లూ టెలిగ్రాఫు స్తంభాలూ కొంచెం నెమ్మదిగా వెనక్కి వెడుతున్నాయి. [illegible] ఉయ్యాలలో పాపని వేసి ఊపుతున్నప్పుడు గుడ్డని పక్కకి తొలగించి పసివాడు అమ్మతో దోబూచులాడుతున్నప్పుడు నిర్మలమ్మ.

'విన్నావా బాబూ...నువ్వు జన్మించిన కారణం యిదే...నువ్వు చెయ్యవలసిన పని యిదే...నీ తల్లిని నాశనం చేసిన నీచుణ్ణి చిత్రవధ చెయ్యడానికి నువ్వు పుట్టేవు, తెలుసా?' అనేది. వాడు అన్నీ తెలిసిన పరమాత్మలా ఊఁ ఊఁ అంటూంటే పొంగిపోయేది.

వాడు కొంచెం పెద్దవాడై బడిలోకి వెడుతున్నప్పుడు,

'ప్రసాదు బాబూ, నువ్వు కష్టపడి పెంచుకుంటున్న చామంతి మొక్కని గున్నపోతు ఒకటి వచ్చి మేసేస్తే ఏంచేస్తావురా?' అని అడిగేది.

'ఏంచేస్తానా? ముక్కలు విరగదంతాను. దరికి పోకలేపతాను' అని వాడు అంటూంటే మురిసిపోయి 'ఏదేది మళ్ళీ చెప్పూ' అని పదే పదే చెప్పించుకునేది.

ప్రసాదుకి ఇరవైయేళ్ళు యింకా రాకుండానే నిర్మలమ్మకి పెద్ద జబ్బు చేసింది. రాత్రి ప్రాణం పోతుందనగా మధ్యాహ్నం ప్రసాదుని పిలిచింది.

'ఎవర్నీ దేనికీ ఆశించక ఎవరికి అణిగి ఉండక బ్రతికిన నాలుగురోజులూ మనిషిలా బ్రతుకు బాబూ! నేను వెళ్ళిపోతున్నాను. నేను ఆశించిన ప్రతీకారం నా కళ్ళతో చూడలేక పోయాననే విచారం కూడా నాకిప్పుడు లేదు. నీ అంతటివాణ్ణి నిన్ను చెయ్యగలిగాను. నీమీద నాకు నమ్మకముంది...చాలు...ప్రాణం పెట్టే భర్త ఒడిలో ప్రేమించే పిల్లల సమక్షంలో కాళ్ళకు చుట్టుకునే గువ్వల కనుసన్నల్లో కాలం చేద్దామని ప్రతి స్త్రీకి ఉంటుంది' కాని బతుకుకోసం ప్రతిక్షణం పోరాడి సగం జీవితంలో సమస్తం చాలించుకోవాలని ఎవరికీ ఉండదు గదా! చెప్పిన చరిత్రనే చెప్పి నిన్ను విసిగించను. మీ అమ్మ చితి ఆరక ముందే బయలుదేరు. పగతీర్చి పో. పగ తీర్చుకో. మామూలుగా కాదు. జ్ఞాపకముంచుకో. ఒక్క దెబ్బతో ప్రాణం తీస్తే నా ఆత్మకి శాంతి కలగదు. ప్రతిక్షణం దుర్భరంగా అనుదినం దుస్స్వప్నంగా నిముష నిముషానికీ క్రుంగి పోయేలా సర్వనాశనం చెయ్యి.'

'అలాగే నమ్మా, అక్షరాలా నువ్వు చెప్పినట్టే చేస్తానమ్మా! మా అమ్మని అన్యాయం చేసిన వాణ్ణి ముక్కముక్కలు చేసి పగ తీర్చుకుంటానమ్మా' నిర్మలమ్మ నిండుగా నవ్వింది. ఆ నవ్వు ఆమెకి ధైర్యాన్నిచ్చింది. ఆ ధైర్యంతోనే ఆమె ప్రాణాలు విడిచింది.

'బాబూ, నువ్వు పెరుగుతున్న కొద్దీ నా మనస్సు ఆ దుర్మార్గుడిగురించి ఆరాలు తీస్తూనే ఉంది. నన్ను సర్వనాశనం చెయ్యకముందే అతనికి పెళ్ళియిందని ఒక కొడుకున్నాడనీ తెలిసింది. వాళ్ళు చాలా గొప్పవాళ్ళని పెద్ద వ్యాపారస్తులనీ అన్ని వివరాలూ తెలిశాయి. నా కొడుకు చిరిగిన బట్టలతో చిక్కిన దేహంతో ఎందుకు అలమటించాలి? ఆ మోసగాడి కొడుకు కోరినవన్నీ కనుసన్నలతో పొంది ఎందుకు సుఖించాలి? క్షమించరాని ఈ అన్యాయానికి నువ్వు పుట్టుకతో చేసుకున్న తప్పేమిటి? ఆయన ఇప్పుడు జబ్బుతో ఉన్నాడని విన్నాను. చచ్చేదాకా సాధించు, నువ్వు వెళ్ళేసరికే ఆయన చనిపోయారా - ఆయన కొడుకుని...ఆ పాముపిల్లని...వివరాలన్నీ జ్ఞాపకముంచుకున్నావుకదూ...చిత్రవధ చెయ్యి...మీ అమ్మకిచ్చిన ఈ మాట జీవితాంతం మరువకు'

రైలు ఏదో స్టేషనులో ఆగింది. మళ్ళీ బయలుదేరింది. ప్రసాదు చేతకానితనంతో జుత్తు పీక్కున్నాడు. స్థిరనిశ్చయంతో తను బయలుదేరారు. ఆ ఊరు చేరుకుని కనుక్కుంటే తెలిసింది. ఆ దుర్మార్గుడు అంతకు ముందు రోజే చనిపోయాడని...ఆయన కొడుకు కూడా ఎక్కడికో బయలుదేరేడని విని పరిగెత్తుకు స్టేషనుకు వచ్చాడు. బయలుదేరబోతూంటే రైలు ఎక్కేడు...ఆ తరవాత జరిగిందానికే అతనికి మరీ విచారంగా ఉంది. 'అమ్మా! చేజిక్కిన శత్రువుని శిక్షించడం పోయె...ప్రాణానికి ప్రాణం అడ్డి రక్షించానమ్మా - దీనికి నువ్వు క్షమిస్తావా?

ఎంత పని చేశాడు!

పోనీ తనేం చెయ్యనక్కరలేదు. అలా ఊరుకుంటే ఎంత బాగుణ్ణు! అతడు రైలు క్రింద పడిపోను. ఏ కాలో చెయ్యో విరిగి ఉండును. జీవితాంతం క్రూరశిక్షకి గురై ఉండును.

'ఏమిటండి బాబూ గంటలకొద్దీ ఆ ఎడతెగని ఆలోచనలు! పోనీ మీరు ఇక్కడికి రాకపోతే నేనే అక్కడికి వస్తాను లెండి'

అని ప్రసాదు దగ్గరగా వచ్చాడు.

'జరిగిందానికి విచారించి ఏంలాభం? ఇప్పుడు మాత్రం ఏం పోయింది!'

అనుకున్నాడు ప్రసాదు.

'మిమ్మల్ని చూస్తే ఎంతో ఆత్మీయుల్ని చూసినట్టుంది. మీతో కష్టం సుఖం చెప్పుకోవాలనిపిస్తోంది. నాన్నగారు డబ్బు పంపిస్తే చదువు మిషతో పట్నంలో సినిమాలు చూడ్డం తప్ప ఎలాటి బాధ్యతా ఎప్పుడూ ఎరగను. చిన్నప్పుడే మా అమ్మ పోయిందట. అమ్మ ఎలా ఉండేదో చెప్పడమే గాని నే నెప్పుడూ చూడలేదు. కాని జీవితంలో ఒక్క రోజయినా మా అమ్మ లేదని నేననుకోలేదు. అలా పెంచేరు నాన్న. అలాంటినాన్న కూడా నాకిప్పుడు లేరు. ఆయన ఆఖరిక్షణాల్లో అయినా నేను అక్కడ ఉండలేకపోయాను. కాని వెళ్ళిపోతూ నాన్న నాకో చిత్రమయిన విషయం తెలియజేశారు. నాకు ఒక తమ్ముడున్నాట్ట! ఇప్పుడు వాణ్ణి కలుసుకోడానికే ఈ ప్రయాణం' ప్రసాదు పెదవులు వణికేయి.

'ఎంత కర్తవ్యమే నా నెత్తిన ఉంది, ఎలా నిర్వహిస్తానో తెలీదు'

ఏమిటా కర్తవ్యం? అమ్మనీ తన్నీ సర్వనాశనం చేసినా నాన్న పగతీరలేదా? సంఘంలో తన పేరుకీ ప్రతిష్ఠకీ భంగకరంగా తనుకూడా బ్రతికుండడం నాన్నకి యిష్టంలేదా? ఇంత అన్యాయాన్ని ఇంకా భరించవలసిందేనా? ఇక నీ ఆటలు సాగవు.

---

పిక్నిక్ వెళ్ళిన బృందం నాయకుడు అందరినీ కూర్చొబెట్టి ఇలా అన్నాడు.

'విహారానికి ముఖ్యంగా ఇంత ఆదర్శమైన ప్రదేశంలేదు. ఏం అంతా అలా ఉన్నారు-సుఖంగా కూర్చోండి.'

ఒక యువకుడు 'మీరు చెప్పిన మాట నిజమైతే ఈ క్షణంలో పట్టిబాధిస్తున్న చీమలన్నీ చీమలు కావన్నమాటే' అన్నాడు బాధతో.

# ★ విధి ★

సమయం ఆసన్నమైంది. ప్రతీకారం చేసి తీరతాను. పగతీర్చుకుంటాను. అమ్మకి ఆదర్శశాంతి చేకూరుస్తాను.

ప్రసాదు కళ్ళు క్రూరంగా మెరిశాయి.

'సరేలెండీ, మీరు నామాటే విన్నట్టు లేదు' అతడు దూరంగా వెళ్ళిపోయాడు. ఇక ప్రసాదు ఆలశ్యం చెయ్యలేదు. అతని వైపు చూశాడు. రవి మళ్ళీ ద్వారందగ్గిర నుంచున్నాడు. తలుపు తెరచేఉంది. అటు తిరిగి తీవిగా సిగరెట్టు కాలుస్తున్నాడు.

ఇదే సమయం...ఒక్కతోపు తోసేసే!

ప్రసాదు జ్వరం వచ్చినట్టు ఒణికిపోయాడు. లేచినుంచున్నాడు. రెండడుగులు ముందుకి వేశాడు.

'పోస్టొచ్చిందండి...పుస్తకంలో మా నాన్న రాసిన ఈ ఉత్తరం ఉంది, చూడండి' అన్నాడు రవి. ప్రసాదు అప్రయత్నంగా ఆ ఉత్తరం తీసి చదివాడు.

'బాబూరవీ...ఇవాళ మళ్ళీ నాకు హార్టెటాక్ వచ్చింది. ఈసారి వస్తే బతకనని డాక్టరు చెబుతూంటేవిన్నాను. ఈ ఉత్తరం చివరదాకా రాసేజ్ఞానమయినా ఇమ్మని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.


లోకందృష్టిలో నేను పెద్దవ్యాపారస్థుణ్ణి. చాలా గొప్పవాణ్ణి. కాని గొప్ప వదుల్లోనే కుడిభుండాలు ఎక్కువసుమా... కాముకుల్లోనే కామాంధులు ఎక్కువసుమా...

ఈగొప్పతనానికి అట్టడుగున నేను చాలా బీదవాణ్ణి. గట్టిగా గాలివిస్తే ఒణికిపోయేంత పిరికివాణ్ణి. ఉన్నలోపాన్ని కన్నకొడుకు ముందు కూడా చెప్పుకోలేనంత బలహీనుణ్ణి. నేనుచేసినతప్పు యిప్పుడైనా చెప్పుకో గల్గుతున్నాను. నన్ను క్షమించవద్దు. కనీసం సానుభూతిఅయినా చూపించగలవా నాయనా!

నీకు సుమారు ఏడాదిన్నర ఉన్నప్పుడు—నాకు లేక భగ్నమండిపోయేంత పవిత్రమైన కుటుంబంలోంచి ఒక అమాయక జ్యోతిని నా కాలంనాటి కన్ను తెలియని అంధకారంలో ఆహుతిచేశాను. ఆ పవిత్రురాల్ని పరమనాశనం చేశాను బాబూ...

మనసు గట్టిపడే మధ్యకాలంలో నామనసు ప్రతిక్షణం నన్ను నిలదీసింది. నా ఆవేదన ఏళ్ళుగడిచినకొద్దీ ఎక్కువైపోయింది. పశ్చాత్తాపంతో నా హృదయం ప్రజ్వరిల్లిపోయింది. కాని ఏంలాభం! ఆ సొక విధాలఅల్లుర్ణాని నీకు ముందేచెప్తున్నాను. ఎన్నిసార్లు ప్రయత్నించినా ఆమెను చేరడానికి నాకు ధైర్యం చాలేదికాదు. గొప్పవాళ్ళు చెప్పుకునే దొంగసమాధానాలతో చాతకానివాళ్ళు చూపెట్టే సాకులతో తాత్కాలికంగా సరిపెట్టుకుని ఊరుకునే వాణ్ణి. కాని నామనస్సాక్షి నన్ను ఊరుకో నియ్యలేదు. ఈ నిస్సహాయస్థితి ఎక్కువై నా ఆరోగ్యం దెబ్బతింది. రాత్రుళ్ళు పట్టేదికాదు. ఆఖరికి ఆవిడ చనిపోయిందని తెలిశాక నామనసు మరీ పాడయిపోయింది. క్షణక్షణం క్షీణించేవాణ్ణి. నా దుర్మార్గానికి భగవంతుడే నాకు శిక్ష విధించాడు. బాబూ నేను చెయ్యలేనిపని నీమీద పెడుతున్నాను. నీతండ్రిమాట మన్నిస్తావా? మీ తమ్ముణ్ణి వెంటనేవెళ్ళి కలుసుకో. ఈ తండ్రిని ఎంతమాత్రం క్షమించవద్దని చెప్పు. నేను బతికుండగా వాడికష్టాలు వాడివే అయ్యాయి. నా ఆస్తిలో సగం వాడిపేర రాస్తున్నాను. నేను చనిపోయాకైనా వాణ్ణి సుఖపడనీ బాబూ రవీ...ఈ ప్రపంచంలో డబ్బు, ఆడవాళ్ళూ, ఇలాంటివాటికి మించినవి చాలాఉన్నాయి. వాటికోసం బతికేనా నీ బ్రతుకు ధన్యమౌతుంది. మీ ఇద్దరం లేకపోయినా మీరిద్దరూ ఉన్నారు. కలుసుకుని సుఖపడండి'. ప్రసాదు రెండుచేతులూ పైకెత్తి నమస్కరించాడు. గబగబా తలుపు దగ్గిరకి వెళ్ళాడు. రవి రెండు భుజాలమీదా చేతులు వేశాడు. ఇటుతిప్పాడు.

'అన్నయ్యా! అని కౌగలించుకుని వెక్కివెక్కి ఏడ్చాడు. ★



చల్లనిపాలతో కలిపి
ఫ్రూటాల్
ఎల్లప్పుడు సేవించండి



## తెల్ల వెంట్రుక లుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "విశ్వకళ్యాన్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇది మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5; 3 సీసాలు రు 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15. పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7-ల 3 సీసాలు రు. 18-లు పనిచేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి ఫ్రీ.

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh)


# దీపావళి లడాయి

(46-వ పేజీ తరువాయి)

యింది. 1910-11 తర్వాత, ఈ లడాయిలో స్వచ్ఛతపోయిందని అంటారు. ఆ తర్వాత జరిగిన లడాయీలన్నీ నామమాత్రపు లడాయీలు. పోటీనిచూస్తేనే, బ్రహ్మాండంగా వుండేది! ఆ పూర్వపు లడాయీలు ఎట్లా వుండేవో! ఈ చివరి రోజుల్లో బందరులో తాలింఖానాలు వెలిశాయి. ఆ తాలింఖానాల వాళ్ళు ఈ లడాయీలలో పాల్గొనేవాళ్లు. చల్లబజారు దగ్గర, కోటవారి తుళ్ళదగ్గర చిన్న లడాయీలు; కుండదగ్గర పెద్దలడాయి, మొత్తంమీద ఈ లడాయీలు కూడా పూర్వంలాగానే రాత్రి ఏ తొమ్మిది, పది గంటలకో ప్రారంభమై, ఒంటిగంట, రెండింటికి ఆఖరైపోయేవి. ఈ చివరి రోజుల్లో వస్తాదులు చెడ్డీలు, మట లాగూలు వేసుకునేవాళ్లు, చేతులకు తోళ్ళతో చేసిన త్రాణాలను తొడుక్కునేవాళ్లు. తూటా, వరగాం, సీరు, టంకం, ఈ వరసలో తూటాలు వుండేవి. ఇందులో ఒకదానికంటె ఒకటి పెద్దది. వీటిని ఈ జీర్ణదశలో కూడా నేర్పుతో కాల్చేవాళ్లు కొందరు వుండేవాళ్ళు. ప్రతి తాలింఖానా వెనుక, డబ్బుపెట్టేసాహుకార్లు — అన్ని కులాలవాళ్ళు — వుండేవారు. రాను రాను, వస్తాదులుగూడా లడాయీలలోకి దిగడంమాని, సైన్యాల్లో కిరాయి సైన్యంలాగా, ఎవరినో ముందుకు త్రోసి, చూస్తూనుంచునేవాళ్ళు లడాయి రాను రాను రావణ యుద్ధంలాగా జరిగేది.

మరి చివరిరోజుల్లో లడాయీలలో అల్లరి పనులుగూడా ప్రారంభమైనాయి. కొందరు సరుకులేనివాళ్ళు గాడిదలతోకలకు టాటాకులుకట్టి, నిప్పుముట్టించి బరిలోకి తోలేవాళ్ళు. బందరు వాసాలకు టాటాకులు కట్టి, ముట్టించి, వాటిని బాగా కళ్ళిలాగా త్రిప్పుకుంటూ వచ్చేవాళ్ళు. వీళ్లను బరిలో వాళ్ళు, తూటాలు పెట్టికొట్టి, గంటివేసేవాళ్ళు. ఇటువంటి చిలిపి పనులు ప్రారంభం అయినతర్వాత లడాయి అర్థం లేనిదైపోయింది. అంతవరకు దూరంగావుండే, ఈ లడాయిలు ఏదో మహోత్సవంగా గౌరవించిన పోలీసు అధికారులు, చేయిచేసుకుంటూవచ్చారు. దానితోపాటె రైళ్ళ న్నులు, మొదలైన గోలలు కూడా వచ్చిపడ్డాయి. అవివచ్చి పడగానే, లడాయిలో షోకే పోయింది. దీపావళి హోళి అయిపోయింది. లడాయిస్థానంలో బడాయి బలిసింది. ★